క్లుప్తంగా

బుల్లయ్య కళాశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఫెస్ట్



విద్యార్థుల సైన్స్ నమూనాను పరిశీలిస్తున్న సెక్రటరీ కరస్పాండెంట్ మధుకుమార్

సీతంపేట: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవం సందర్భంగా డిగ్రీ, పీజీ విద్యార్థులు గురువారం నిర్వహించిన సైన్స్ ఫెస్ట్ విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంకేతిక ప్రదర్శనలు, నమూనాలు వారి ప్రతిభకు అద్దం పట్టాయి. వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను ఆహ్వానించి వారు తయారు చేసిన నమూనాల్లో ఇమిడి ఉన్న సాంకేతికత, ప్రయోజనాలను, మానవ జీవితానికి ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జి.మధుకుమార్, బి.మాధవి, బ్రహ్మానందరెడ్డి సైన్స్ నమూనాలకు తిలకించి విద్యార్థులను అభినందించారు.

శాస్త్రోక్తంగా చండీ హోమం



లలితా పీఠంలో చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

సీతంపేట: బహుళ అష్టమి సందర్భంగా గురువారం లలితానగర్ లలితా పీఠంలో వేద పండితులు శాస్త్రోక్తంగా చండీ హోమం నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో హోమం ఆచరించారు. ఈ నెల 10వ తేదీ సాయంత్రం కాళీ కాలభైరవులకు అఘోర మృత్యుంజయ పాశుపత హోమం జరుగుతుందని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు.

రైతుబజార్ స్టాళ్లకు డ్రా



రైతులకు స్టాల్ టోకెన్లు అందిస్తున్న ఈవో కొండబాబు

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజార్‌లోని స్టాళ్లకు గురువారం ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబు డ్రా తీసి రైతులకు టోకెన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఎవరికీ కేటాయించిన స్టాల్‌లో వారే వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రైతుబజార్ సహాయకుడు సతీష్, రైతులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి దొంగల బీభత్సం



దొంగతనానికి గురైన ఆటో చక్రాలు

సీతమ్మధార: ద్వారకా క్రైం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. పార్క్‌చేసి ఉన్న ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాల్లోని విలువైన సామగ్రి, పెట్రోలు, ఆటో టైర్లు దొంగిలిస్తున్నారు. తెల్లవారు జామున వాహనదారులు చూసే సరికి సామగ్రి, టైర్లు కనిపించకపోవడంతో లబోదిబోమంటున్నారు. రాత్రి పూట పోలీస్ గస్తీ ఉన్నప్పటికీ దొంగతనాలు జరగడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేసపువానిపాలెం, నక్కవానిపాలెం, సీతమ్మధార, గాంధీనగర్, క్రాంతినగర్, 60 అడుగుల రోడ్డు, సీతంపేట ప్రాంతాల్లో ఈ తరహా దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయి. పోలీస్ క్రైం విభాగం అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాలవాసులు కోరుతున్నారు.

ఆనందమని పింఛన్

- రూ.3 వేల పెన్షన్ అందజేత
- సీఎం జగన్‌కు లబ్ధిదారుల కృతజ్ఞతలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా అందిస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుక అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. చాలా మంది వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు అదే జీవనాధారం. ప్రతి వార్డులో ఒకటో తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ కార్యక్రమం తంతన్‌గా జరుగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో రూ.3 వేలకు పెన్షన్ చేరుకుంది. సీఎం ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల నుంచి ప్రభుత్వం పెంచిన పింఛన్ సొమ్మును పాత వారితోపాటు కొత్త లబ్ధిదారులకు అందజేస్తోంది.



45వ వార్డులో రూ.3 వేల పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డులో గురువారం వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం పండగలా నిర్వహించారు. తాటిచెట్లపాలెం జాతీయ రహదారి పక్కన గల 255 సచివాలయంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కంపా హనోకు చేతుల మీదుగా లబ్ధిదారులకు పెరిగిన రూ.3 వేల పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలపై నిజమైన ప్రేమ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయనకున్న నిబద్ధత అమూల్యమైనదని కొనియాడారు. రాష్ట్రంలో మరోసారి ఆయననే ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఉత్తరలో కె.కె. రాజును ఎమ్మెల్యేగా గెలిపించి, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హనోకు కోరారు.

45వ వార్డులోని 252, 253, 254, 255 సచివాలయాల పరిధిలో మొత్తం 1,092 మందికి పెంచిన పింఛన్లు అందజేయనున్నారు. 13 కొత్త పెన్షన్లు మంజూరు కాగా.. వాటిని ఈ నెల 8న లబ్ధిదారులకు అందజేయనున్నట్లు సీవో రమణి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, నాయకులు హరిపట్నాయక్, మాత ఈశ్వర్, గణపతి, నేపాల్ శ్రీను, సత్యానందంరెడ్డి, ఆదిలక్ష్మి, తవుడమ్మ, ఆర్పీలు, వలంటీర్లు పాల్గొన్నారు.



45వ వార్డులో పింఛన్లు అందజేస్తున్న కార్పొరేటర్ కంపా హనోకు, పైడి రమణ



44వ వార్డు అబిద్‌నగర్‌లో పెన్షన్ అందిస్తున్న ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు

మాటిచ్చారు.. పింఛన్ పెంచారు

సీతంపేట: జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు చేతుల మీదుగా అబిద్‌నగర్ సచివాలయం పరిధిలో గురువార రూ.3 వేల పెన్షన్లు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బందితో కలిసి వార్డులోని అన్ని సచివాలయాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్ సొమ్ము లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్‌ను రూ.3 వేలకు పెంచి అందజేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా పాలన అందిస్తున్న సీఎం జగన్‌ను ప్రజలంతా గుర్తుపెట్టుకుని, రాష్ట్ర భవిష్యత్ కోసం మళ్లీ ఆయననే గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్లు శ్యామలాదేవి, గోపి, సచివాలయ అడ్మిన్లు, కార్యదర్శులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

50, 51, 53 వార్డుల్లో చురుగ్గా పంపిణీ

మద్రిపాలెం: జీవీఎంసీ 50వ వార్డులో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు రూ.3 వేల పెన్షన్లు అందజేశారు. 278, 292, 293, 294 సచివాలయాల పరిధిలో సుమారు 350 మందికి పైగా పింఛన్లు పంపిణీ చేశారు.

- 51వ వార్డులో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ చేతుల మీదుగా అవ్వాతాతలు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. 286, 287, 288, 289, 290, 291 సచివాలయాల పరిధిలోని అంబేడ్కర్ కాలనీ, కళింగనగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో సుమారు 500 మందికి పైగా పింఛన్లు పంపిణీ చేశారు.
- 53వ వార్డు నరేంద్రనగర్ సచివాలయం వద్ద కార్పొరేటర్ బర్కత్ అలీ పింఛన్లు పంపిణీ చేశారు. 295, 296, 297, 298 సచివాలయాల పరిధిలోని నరేంద్రనగర్, మసీద్ స్ట్రీట్, గ్రీన్ గార్డెన్స్, శివనగర్ ప్రాంతాల్లో సుమారు 240 మందికి పెన్షన్ అందించారు.



51వ వార్డులో అవ్వకు పింఛన్ అందిస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ



53వ వార్డులో మహిళకు పెన్షన్ ఇస్తున్న కార్పొరేటర్ బర్కత్ అలీ



50వ వార్డులో వృద్ధురాలికి పెన్షన్ అందిస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్

మాట నిలబెట్టుకున్నారు



ప్రతి నెలా తప్పకుండా మా ఇంటికి వలంటీర్ వచ్చి పింఛన్ సొమ్ము అందజేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల నుంచి రూ.3 వేలు అందజేస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది. ఎవరిమీదా ఆధారపడకుండా ఈ రూ.3 వేలతో నా మందుల ఖర్చులు తీరిపోతాయి.

– సిహెచ్.చిలకమ్మ, తాటిచెట్లపాలెం

పింఛన్ పెంపుతో ఆనందం



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక రూ.3 వేల వరకు పింఛన్ పెరిగింది. చాల సంతోషంగా ఉంది. గతంలో పెన్షన్ తీసుకునేందుకు అష్టకష్టాలు పడేవారం. ఇప్పుడు ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికే వచ్చి వలంటీర్లు పింఛన్లు అందజేస్తున్నారు.

– సిహెచ్.గోవిందమ్మ, ఏఎస్సార్ నగర్

రూ.1.45 కోట్లతో అభివృద్ధి పనులు

కంచరపాలెం: జీవీఎంసీ 55వ వార్డు రెడ్డి కంచరపాలెంలో రూ.1.45 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గెడ్డలు, బీటీ రోడ్ల పనులకు గురువారం మేయర్ గొలగాని హరివెంకటకుమారి, నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్యం ఉపాధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు చేరేలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి.. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జోన్–5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, కార్పొరేటర్ కె.వి.ఎన్.శశికళ, ఈఈ రాజు, డీఈ భరణికుమార్, ఏఈ చాణక్య, వార్డు నాయకులు రత్నాకర్, గంగామహేష్, సొండి సురేష్, సిద్ధార్థ, శ్రీను, బద్రి, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.



55వ వార్డులో పనులు ప్రారంభిస్తున్న మేయర్ హరివెంకట కుమారి, కె.కె.రాజు

రేపు భారీ బైక్ ర్యాలీ

విజయవంతం చేయాలని కె.కె.రాజు పిలుపు

సీతమ్మధార: ఈ నెల 6న నియోజకవర్గంలో జరగనున్న వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రతోపాటు బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు పిలుపునిచ్చారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం ఆర్ అండ్ బీ దరి మారియట్ హోటల్ నుంచి మాధవధార, మురళీనగర్, ఎన్‌జీజీవోస్ కాలనీ, పోర్టు క్వార్టర్స్ ప్రాంతాల మీదుగా పోర్టు హాస్పిటల్ దరి ఇనార్బిట్ మాల్ రోడ్డులో బస్సు యాత్ర సభా ప్రాంగణం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, పార్టీ మండల అధ్యక్షుడు కటుమూరి సతీష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, రాష్ట్ర కార్యదర్శి అంబటి శైలేష్, వార్డు అధ్యక్షులు నీలి రవి, ఎం.సునీల్‌కుమార్, ముప్వల సంతోష్, తదితర నాయకులు పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులతో చర్చిస్తున్న కె.కె.రాజు

బస్సు యాత్రను జయప్రదం చేద్దాం

సీతంపేట: ఈ నెల 6న జరగనున్న వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ పిలుపునిచ్చారు. వార్డు పరిధిలోని ఐదు సచివాలయాల్లో గురువారం బస్సు యాత్రపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్‌సీపీ పెద్దలతో మారియట్ హోటల్ నుంచి పోర్టు ఆస్పత్రి వరకు భారీ బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు. వార్డు నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీడీవో దుర్గాప్రసాద్, వార్డు యూత్ అధ్యక్షుడు సన్నీ, సచివాలయ కార్యదర్శులు, ఆర్పీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

కన్వీనర్లతో కార్పొరేటర్ సమావేశం

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలంటూ 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ గురువారం సాయంత్రం సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 6న జరిగే బస్సు యాత్ర సభ, బైక్ ర్యాలీలో వార్డు నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సారిపిల్లి సంతోష్, పోతిబంతి హరికృష్ణ, వానపల్లి లక్ష్మణకుమార్, బొమ్మాళి రవి, ఉప్పల చంద్రశేఖర్, నంబు పద్మ, బోనుల జయ, రావాడ వీరమ్మ, పువ్వాడ గోవిందమ్మ, వార్డు యూత్ అధ్యక్షుడు సన్నీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్

బైక్ చోరీపై ఫిర్యాదు

మద్రిపాలెం: ఇంటి దగ్గర పార్క్‌చేసిన తన పల్సర్ బైకు పోయిందని ఓ వ్యక్తి కంచరపాలెం క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా.. ఇందిరానగర్–3లో నివసిస్తున్న వి.చందు ఓ ప్రైవేట్ బ్యాంకులో రిలేషన్‌షిప్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. డిసెంబర్ 21న రాత్రి 8 గంటల ప్రాంతంలో ఎప్పటి లాగానే తన పల్సర్ బైకు(ఏపీ 39 ఎస్‌ఏ0840)ను కింద సర్వీస్ రోడ్డులో పార్క్‌చేసి పైన ఉన్న ఇంటికి వెళ్లారు. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఆఫీస్‌కు వెళ్లేందుకు కిందకి వచ్చి చూసేసరికి బైకు కనిపించలేదు. దీంతో అంతటా వెతికారు. ప్రయోజనం లేకపోవడంతో గురువారం ఫిర్యాదు చేయడంతో కంచరపాలెం క్రైం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సభా ప్రాంగణం ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు

సీతంపేట: ఈ నెల 6న జరగనున్న వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర కోసం కైలాసపురం పోర్టు హాస్పిటల్ వద్ద గల ఇనార్బిట్ మాల్ రోడ్‌లో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని గురువారం సాయంత్రం నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు పరిశీలించారు. సభ ఏర్పాట్లపై పలు సూచనలిచ్చారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, నవరత్నాల రాష్ట్ర వైస్ చైర్మన్ మూర్తి, పార్టీ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు కె.వి.బాబా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, రాష్ట్ర కార్యదర్శి శైలేష్, భాస్కరరావు, రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు చేతుల మీదుగా వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కె.కె.రాజును అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు చొక్కాకుల సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గంగాధర్ కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సురేష్, నాగేశ్వరరావు, పార్టీ నాయకులు ఆళ్ల శివగణేష్, శైలేష్, ఎం.సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్ర సాధనే లక్ష్యం

మురళీనగర్: ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం చేస్తోందని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు అన్నారు. ఏఎస్సార్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కేపీ నాయుడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య పరీక్షలను పరిశీలించి, రోగులకు ఉచితంగా మందులు అందించారు. వార్డులోని వివిధ ప్రాంతాల నుంచి 235 మంది పాల్గొని పరీక్షలు చేసుకున్నారు. గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ ఎంకే శ్రావ్య, ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ ఆర్.రాజేష్, డెంటల్ నిపుణుడు డాక్టర్ రాజా, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ శిరీష వైద్య పరీక్షలు చేశారు. మలేరియా, డెంగ్యూ, టీబీ, యూరిన్, హిమోగ్లోబిన్, సుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎముకల సంబంధిత సమస్యలతో 60 మంది, డెంటల్ 20 మంది, గైనిక్ సమస్యలతో 40 మంది, కంటికి సంబంధిత సమస్యలతో 54 మంది బాధపడుతున్నట్లు గుర్తించారు.



49వ వార్డు వైద్య శిబిరంలో మందులు అందిస్తున్న కార్పొరేటర్ అల్లు శంకరరావు

రోడ్డు ప్రమాదాల కట్టడికి చర్యలు

మద్రిపాలెం: రోడ్డు ప్రమాదాల కట్టడికి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. హర్ష హీరో అధినేతలు, పాత్ర ఇండియా, హుండాయ్ కార్ల కంపెనీ వారి సౌజన్యంతో ప్రధాన కూడళ్లలో పబ్లిక్ అడ్రస్ సిస్టం మైక్ సెట్లు ఏర్పాటు చేశారు. గురువారం ఈ మైక్ సెట్లను జోన్–2 ట్రాఫిక్ ఏసీపీ రాజీవ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై తాటిచెట్లపాలెం, కంచరపాలెం, బిర్లా, ఎన్ఏడీ జంక్షన్లలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్(మైక్ సెట్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలను వివరిస్తూ ట్రాఫిక్ క్రమబద్ధీకరించడానికి, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఈ మైక్ సెట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మైక్ సెట్లు అందజేసిన ప్రతినిధులు సురేష్, భార్గవ్, చరణ్‌లను ఏసీపీ అభినందించారు. కార్యక్రమంలో కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.



బిర్లా జంక్షన్‌లో మైక్ సెట్ ద్వారా మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ రాజీవ్‌కుమార్

'ఫ్యాషన్ రంగంపై అపోహ వద్దు'

సీతంపేట: కుటుంబ సభ్యుల సహకారంతో మిస్ అండ్ మిసెస్ క్వీన్ పోటీల్లో మిస్ విశాఖ క్వీన్ 2023గా నిలిచానని పావని అన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో గురువారం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆమె మాట్లాడారు. మహిళలు ఫ్యాషన్ రంగంలో రాణించడానికి అనువైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అపోహలు విడనాడి ఆకాంక్ష ఉన్న ప్రతి ఒక్కరూ ఫ్యాషన్ రంగంలో రావాలన్నారు. ఎంతో మంది పోటీ పడిన ఈ పోటీలో ప్రతిభ చూపి విజేతగా నిలిచానన్నారు. అనంతరం క్వీన్స్ ఈవెంట్ నిర్వాహకురాలు ఉషారాణి ఆమెకు జ్ఞాపిక అందజేసి అభినందించారు.



మిస్ క్వీన్ పావనికి జ్ఞాపిక అందజేస్తున్న ఉషారాణి

నేడు ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్), శాంతి(టెక్నికల్) ఒక ప్రకటనలో తెలిపారు. వేదాంత గ్లోబల్ కార్పొరేషన్, స్లైడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, ముత్తూట్ ఫైనాన్స్, ఆర్ఏఎస్ టెక్నాలజీస్, వీల్స్ మార్ట్, ఈ జోన్ సెక్యూరిటీ సొల్యూషన్స్, యాష్ స్టోర్స్, హెటిరో డ్రగ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో 415 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, కౌంటర్ క్యాషియర్, బ్రాంచ్ ఇన్‌చార్జ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, సీనియర్ అండ్ జూనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ కెమిస్ట్, పోర్ట్ సర్వేయర్స్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, రిటైల్ ట్రైనింగ్ అసోసియేట్, ఫార్మాసిస్ట్, జూనియర్ ట్రైనీ, డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ, పీజీల్లో ఉత్తీర్ణత సాధించిన 18–32 ఏళ్ల వయసు గల పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఆయా ఉద్యోగాలను బట్టి జీతం నెలకు రూ.16,000 నుంచి రూ.25,000 వరకు ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు కంచరపాలెం జిల్లా ఉపాధి కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు.

స్పందించారు.. చెత్త తొలగింపజేశారు..

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల సమ్మెతో రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో వీధులన్నీ అధ్వానంగా తయారయ్యాయి. 42వ వార్డు సాక్షి గణపతి ఆలయం వీధిలో రోడ్లపై చెత్త పేరుకుపోవడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆళ్ల శ్రీనివాస్ స్పందించి గురువారం ప్రైవేటు కార్మికులను నియమించి, జీవీఎంసీ వాహనాల్లో చెత్తను తరలింపజేశారు. తమ వీధి శుభ్రంగా మారడంతో స్థానికులు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, శ్రీనివాస్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.



సాక్షి గణపతి ఆలయం వీధిలో చెత్తను తీసివేయిస్తున్న ఆళ్ల శ్రీనివాస్

కథా నాటిక పోటీలు ప్రారంభం

మద్దిలపాలెం: అజో–విభో–కందాళం, రైటర్స్ అకాడమీ సంయుక్తంగా మద్దిలపాలెం కళాభారతిలో నిర్వహిస్తున్న కథా నాటిక పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆహ్వాన సంఘం కన్వీనర్ డాక్టర్ డి.ఎస్.ఎన్.మూర్తి స్వాగత ఉపన్యాసమిచ్చారు. ఆత్మీయ అతిథి నంద్యాలకు చెందిన కళారాధన సంస్కృతిక సంస్థ, ఏపీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ జి.వి.రవికృష్ణ మాట్లాడుతూ కథలను నాటకాలుగా మార్చడంలో కంధాల ఫౌండేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి.రమణమూర్తి, సినీనటుడు మిశ్రో, రంగస్థల నటి అలపాటి లక్ష్మి మాట్లాడారు. పోటీల్లో తొలి ప్రదర్శనగా శిథిల జీవి నాటిక ప్రేక్షకుల హృదయాలను కదిలించింది. ప్రముఖ రంగస్థల నటి ఆలపాటి లక్ష్మికి రంగస్థల సేవా మూర్తి జీవితకాల సాధన పురస్కారంతోపాటు రూ.10 వేలు నగదు అందించి సత్కరించారు.